## గ్రామ దేవతల ఆరాధనతో గ్రామీణ సమాజ ఐక్యత బలోపేతం
### బిఆర్ఎస్ నాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్

**కొత్తూరు, ప్రభాతవార్త, (జూన్8) :** గ్రామ దేవతల ఆరాధనతోనే గ్రామీణ సమాజ సంస్కృతిక ఐక్యత బలోపేతం అవుతుందని బీఆర్ఎస్ యువనేత వై.మురళీకృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో నిర్వహించిన కేతమ్మ, మేడలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కులదేవతలైన కేతమ్మ, మేడలమ్మలను శక్తి స్వరూపాలుగా కొలుస్తారని, అన్ని వర్గాల ప్రజలు మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. ఈ దేవాలయాల చుట్టూ జరిగే జాతరలు, ఉత్సవాలు గ్రామీణ జీవన విధానంలో భాగమై ఉంటాయని, బోనాలు వంటి పండగలు తెలంగాణ సంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, మెండె కృష్ణ, విఠల్, అశోక్, కోస్గి శ్రీనివాస్, గోపాల్ నాయక్, శ్రీరాములు, శ్రీను, శ్రీశైలం, మహేష్, జంగయ్య, అజయ్, పాండు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యం

**కీసర, జూన్8, ప్రభాతవార్త:** బిజేపితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మండల బిజేపి పార్టీ అధ్యక్షులు కోలబాలరాజు యాదవ్ అన్నారు. మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మండల ఇంఛార్జి గణపురం శ్యాంసుందర్ ఆదేశాల మేరకు మండల బిజేపి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. బిజేపి మండల ఉపాధ్యక్షులుగా ఉట్కూరి పవన్‌గౌడ్ (గోదుమకుంట), తోకటి దుర్గేష్ (తిమ్మాయిపల్లి), చిందం సంధ్యారాణి (చీర్యాల), కోల మహేందర్ యాదవ్ (చీర్యాల), ప్రధాన కార్యదర్శులుగా నల్ల వెంకట్‌రెడ్డి (కీసర,), అబ్రబోయిన నాగరాజు (బోగారం), కార్యదర్శులుగా డొంకని శాలిని (చీర్యాల), పైళ్ల శ్రీనివాస్‌రెడ్డి (నర్సంపల్లి), దేశం రాజేంద్రప్రసాద్ (కరీంగూడ), గడ్డంశ్రీనివాస్ (బోగారం), కోశాధికారిగా తర్రే సత్యనారయణ యాదవ్ (తిమ్మాయిపల్లి)లను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో పార్టీ కోసం నియమ నిబద్ధతతో పనిచేసే ఏ కార్యకర్తకైనా పదవులు ఇవ్వడం కేవలం బిజేపి పార్టీతోనే జరుగుతుందని తెలియజేశారు. పార్టీకి కట్టుబడి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులను ఎన్నిక చేసినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం



**షాబాద్, జూన్8, ప్రభాతవార్త:** షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో నిరుపేదలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి తీరుతామని కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పామేన భీం భరత్ అన్నారు. ఆదివారం షాబాద్ మండలంలోనిరుద్రారం, బొబ్బిలిగాం, కొమరబండ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేయడంతోపాటు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. గరీబీ హటావో గరీబ్ బచావో అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారికి ఇందిరాగాంధీఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. భారతదేశంలో ప్రతి గ్రామంలో ఎన్నోఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి గ్రామంలో నిరుపేదకు ఇండ్లు ఇవ్వడం చాల సంతోషంగా ఉందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాలన్నారు. మొదటి విడత లో పేరు రానివారు అధైర్యాపడవద్దని, రెండవ విడతలో మరిన్ని ఇండ్లు వస్తాయన్నారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చెన్నయ్య, మాజీ సర్పంచులు ముక్కు రవి, సత్యనారాయణ, బుచ్చయ్య, షాబాద్ మండలం యువజన కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సురేందర్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం సేవ దళ్ అధ్యక్షులు తొంట రాంచందర్, రుద్రారం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లవాడ సుదర్శన్, బండి ప్రభాకర్, బండి చంద్ర శేఖర్, చెవిటి రవీందర్, చెవిటి దయాకర్, మాచన్ పల్లి రవీందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నక్క పుష్పలత, పోచయ్య గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజలకు వివరిస్తే గెలుపు మనదే



**జిల్లేడుచౌదరిగూడెం, జూన్ 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్థమైయ్యేవిదంగావివరిస్తేస్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందేది బీజెపి పార్టీఅభ్యర్థులేననిచేవెళ్ల పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సొల్కమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆర్యసమాజ్ భవణంలో బిజెపి మండల అధ్యక్షులు ఎదిర రాజు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొల్కమ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈదేశం సురక్షంగా, సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్‌వన్‌గా ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ ద్వారా సాధ్యపడుతుందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. రాబోయే యోగా దినోత్సవాన్ని అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు. బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ బోయ కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు

## నేడు అంకుశాపూర్‌లో రెవెన్యూ సదస్సు

**ఘట్‌కేసర్, జూన్8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో సోమవారంరెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ డిఎస్.రజిని తెలిపారు. అంకుశాపూర్ పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9:30గంటలనుంచి సాయంత్రం4గంటల వరకు రెవెన్యూ సదస్సు జరుగుతుందని తెలిపారు. రైతులు తమ భూముల సమస్యలపై అధికారులకు వినతిపత్రాలుఅందజేస్తే పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. మ్యుటేషన్, వారసత్వమార్పిడి, పిఒబీ నుంచి తొలగింపు, భూముల విస్తీర్ణంతో సవరణలు వంటి సమస్యలపై రైతులు వినతులు అందజేయాలని ఆమె సూచించారు.

## రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించెందుకు ఆగ్రోస్ కృషి




**కోట్‌పల్లి, జూన్8, ప్రభాతవార్త;**

రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించెందుకు ఆగ్రోస్ ఎంతో కృషి చేస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంజయ్య అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం అయనప్రారంభించార ు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ. రసాయనిక ఎరువులువాడకుండా సేంద్రియపద్ధతుల్లో ఉన్న ఆగ్రోస్ ఎరువులు వాడితేపంటలు అధికదిగుబడివస్తుందన్నారు. మారుతున్న పరిస్థితులకను గుణంగా అధునిక పద్దతులను అవలంభిస్తూ సేంద్రియ పద్దతుల్లో వ్యవసాయం సాగువిధానాలను అవలంభిస్తే అధిక దిగుబడులతో కూడినలాభాలు వస్తాయన్నారు. అలాగే సహజ వ్యవసాయసాగు పద్ధతులు ముందస్తు సాగువిధానం గురించి ప్రత్యేకంగా వివరించారు. రైతులు రసాయనిక ఎరువులను వాడకం తగ్గించుకోని సేంద్రీయ పద్దతిలో ఉన్న ఆగ్రోస్ ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులను రైతులుకోనుకోవాలని వారు పేర్కొన్నారు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, బిజెపి మండల అధ్యక్షులు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కల బందయ్య, ఆగ్రోస్ నిర్వహకులు అనురాధ జైపాల్, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దినేష్, పాల్గొన్నారు

# రాజకీయాల్లో వాజ్ పేయికి ఉన్న గౌరవం దత్తాత్రేయకు ఉంది

### శిల్పకళావేదికలో ప్రజల కథే.. నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ
### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






పుస్తక ఆవిష్కరణలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి, బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న ప్రముఖులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త :** రాజకీయాల్లో వాజ్ పేయికి ఉన్న గౌరవం దత్తాత్రేయకు ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ప్రజల కథే.. నా ఆత్మ కథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...రాజకీయాల్లో వాజ్‌పేయికి ఉన్న గౌరవం దత్తాత్రేయకు ఉందన్నారు. దత్తన్న అంటే ప్రజల మనిషి అని కొనియాడారు. దత్తన్న ఏ పదవి చేపట్టినా సరైన న్యాయం చేశారని చెప్పారు. గౌలిగూడ నుంచి హర్యానా గవర్నర్‌గా ఎదిగారన్నారు. ఏ స్థాయిలో ఉన్నా దత్తన్న తన మూలాలు మర్చిపోలేదన్నారు. గల్లీలో పేదలు పాన్- పరాక్ డబ్బా పెట్టుకున్నా దత్తన్న ఓపెనింగ్‌కు వస్తారని చెప్పారు. దత్తన్న దగ్గర రాజకీయాల్లో స్కూలు పాఠాలు నేర్చుకున్నా, చంద్రబాబు దగ్గర రాజకీయాల్లో కాలేజ్ పాఠాలు నేర్చుకున్నా, రాహుల్ గాంధీ దగ్గర రాజకీయ ఉద్యోగం చేస్తున్నా ఎంత బిజీ షెడ్యూల్డ్ ఉన్నా దత్తన్న కార్యక్రమానికి హాజరైనని చెప్పారు. ఎంత ఉన్నత పదవిలో ఉన్నా దత్తన్న సామాన్యుడిగానే ఉన్నారని తెలిపారు.

దత్తత్రేయే అలయ్‌బలయ్ తెలుగు రాష్ట్రాలకే ప్రత్యేకమన్నారు. ఈ వేదిక గవర్నర్ పరేడ్ లా ఉందన్నారు. దత్తాత్రేయను రాజకీయ నేతగా ప్రజలు చూడరు..పీజేఆర్ దత్తాత్రేయ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు. సామాన్యులకు ఏ కష్టం వచ్చినా గుర్తుచ్చే నేత దత్తాత్రేయన్నారు. నేటితరం నేతలకు దత్తాత్రేయ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలు రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసన మండలి చెర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్రమంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో వంతెనల నిర్మాణానికి శ్రీకారం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఆచరణలోకి
### రహదారిపై ముమ్మరంగా సర్వేలు నిర్వహిస్తున్న అధికారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్8) :** రోడ్డు ప్రమాదాలు ఎందరో అమ్మలకు తమ బిడ్డలను దూరం చేశాయి.. మరెందరో ఆడపడుచులను వితంతువులుగా మార్చాయి. నూరేళ్ల జీవితానికి క్షణకాలంలో ముగింపు పలికాయి. నిమిషాల వ్యవరధిలో ఇంటికి చేరాల్సిన వ్యక్తులు సెకండ్ల వ్యవధిలో మృతు ఒడిలోకి చేరిన సంఘటనలు ఎన్నెన్నో. అలాంటి విషాదాలకు ఇక తెరదించాలన్న సంకల్పంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఒక ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ పరిధిలో మూడు వంతెనల కోసం దాదాపు రూ.100 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం వెచ్చించనుంది. ఒక్కో వంతెనకు దాదాపు రూ.35 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది. వీటికి టెండర్లు కూడా పూర్తి చేసింది.

ప్రస్తుతం బాలానగర్ వద్ద పనులు నడుస్తున్నాయి. ఆ తర్వాత వెంటనే ఇక్కడ పనులు ప్రారంభం కాబోతున్నాయి. కేశంపేట వెళ్లే బైపాస్ జాతీయ రహదారిపై సర్వేకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దానికి ఆకారం తెచ్చారు. అవే నియోజకవర్గ పరిధిలో ఉన్న బైపాస్ జాతీయ రహదారిపై కీలకమైన ప్రమాద మలుపుల వద్ద పై వంతెనలు. కొత్తూరు నుండి మొదలుపెట్టి షాద్‌నగర్ పరిధిలోని బూర్గుల గ్రామ రోడ్డు కూడలి వరకు ఈ వంతెనలు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోకి వచ్చే బాలానగర్, రాజాపూర్ మండలాలలో రెండు వంతెనలు ఏర్పాటు అవుతున్నాయి. ఒక్కసారి ఈ వంతెనకల అవసరం, ఆవశ్యకత, ఆచరణల గురించి చెప్పుకుంటే..అవసరం ఇలా..కొత్తూరు నుండి షాద్‌నగర్ శివారు అన్నారం గేటు వరకు 4వ జాతీయ రహదారి బైపాస్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రాంతంలో అత్యంత వేగంగా ప్రయాణించే వాహనాల ధాటికి పలు రోడ్డు ప్రమాదాలు జరిగిన కారణంగా గతంలో వందల సంఖ్యలో జనం తమ ప్రాణాలు కోల్పోయారు. వీటిలో ద్విచక్ర వాహనదారులతో పటు సమీప తండాల నుండి వివిధ పనుల నిమిత్తం వెళ్లే పాదచారులు ఎక్కువగా ఉన్నారు. ప్రమాదాల కారణంగా వీరు తమ ప్రాణాలను కోల్పోవడంతో కుటుంబాలు రోడ్డున పడ్డ సందర్భాలు ఎన్నో. ఇప్పటివరకు కూడా కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్ పట్టణ పరిధిలోని కమ్మదనం కూడళ్లలో పలు రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ఇక్కడ పై వంతెనలు ఏర్పాటు చేయాలనే సంకల్పం ఎప్పటినుండో ఉంది. కానీ ఎంతో కాలంగా అది కేవలం కలగానే మిగిలింది. గతంతో వీటిపై ఎన్నో వార్తలు మీడియా ద్వారా వెలుగుచూసినా గత ప్రభుత్వాలు స్పందించలేదు. ఇక వర్తమానంలోకి వస్తే..

ఇక్కడ పైవంతెనల ఏర్పాటు ఆవశ్యకత గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వంతెనల ఏర్పాటుకు కృషి చేస్తానని తొలి దశలోనే హామీ ఇచ్చారు. హామీ ఇవ్వడమే కాకుండా సంబంధిత మంత్రులను, అధికారులను కలిసి ప్రతిపాదనలు ఇచ్చి మంజూరు చేయించారు. ఈ క్రమంలో నియోజకవర్గ పరిధిలోమొత్తం 3వంతెనలు మంజూరయ్యాయి.

నందిగామ-జేపీ దర్గాల మధ్యన ఒక వంతెన, కేశంపేట రోడ్డు-చటాన్‌పల్లి మధ్య మరో వంతెన, రాయికల్-బూర్గుల గ్రామాల మధ్య మరో వంతెన ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఆదివారం సర్వే కార్యక్రమాలు నిర్వహించి మార్కింగులు వేశారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ దిశగా అవసరమైన అత్యవసరమైన పరిస్థితులను గుర్తించి ఈ క్యాక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వెల్లడించారు. వీలైనంత త్వరగా వీటి నిర్మాణం చేపట్టి ప్రయాణీకుల ఇబ్బందులను నివారిస్తామని పేర్కొన్నారు. సాధ్యమైనంత తొందరగా ఈ వంతెన నిర్మాణాలను పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ఎమ్మెల్యే ఉన్నారు. ఒదనం.. అభివందనం - కాంగ్రెస్ నాయకులు చిల్కమర్రి రవీందర్ రెడ్డి

మా గ్రామాలకు వెళ్లాలంటే ఈ జాతీయ రహదారి దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీసుకున్న ఈ నిర్ణయం మాలాంటి గ్రామస్థులకు ఎంతో ప్రయోజనకరం. ఈ సందర్భంగా ఆయన వందనం.. అభివందనం అంటూ కాంగ్రెస్ నాయకుడు చిల్కమర్రి రవీందరనరెడ్డి పేర్కొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### -ఎంఆర్‌పిఎస్ రాష్ట్రకార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్రకార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ

**వికారాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఎంఆర్‌పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో వికారాబాద్ జిల్లా ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పి, అ నుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఎంఆర్‌పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రశాంత్ మాదిగ, ఎంఎస్‌పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్ధులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగిందని అన్నారు. గుండె జబ్బుచిన్నారులకు ఉచిత ఆపరేష న్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేష న్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ద్వారా ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాల ు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో సాధించామని గుర్తు చేశారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని, అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా, ప్రజల సమస్యలు పేదల బాధలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని పేర్కొన్నారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయని, ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని అన్నారు. ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ు ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, మహిళా నాయకులరాలు అన్నపూర్ణ మాదిగ, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, యాలల్ మండల అధ్యక్షుడు ఎం.సూర్య ప్రకాష్ మాదిగ, తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు జైపాల్ మాదిగ, నవపేట్ మండల అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, వికారాబాద్ మండల ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ, నవపేట్ మండల ఇంచార్జి చిట్టికిద్ద కిస్టన్న మాదిగ, జిల్లా నాయకులు బసప్ప మాదిగ, హరీష్ మాదిగ పాల్గొన్నారు.

# అవుషాపూర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో బొడ్రాయి పండుగ సందర్భంగా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి శ్రీకంఠమహేశ్వరస్వామికి గౌడ కులస్థులు డప్పు శబ్దాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించారు. బొడ్రాయికి ఉదయం ఆడపడుచులు జలాభిషేకం చేసి పూజలు జరిపారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఒడి బియ్యం సమర్పించుకున్నారు. ఆదివారం నాభిశిల(బొడ్రాయి), గ్రామదేవతలకు ప్రజలు బోనాలను సమర్పించారు. మహిళలు పుసుపు, కుంకుమ, వేపాకులతో బోనం తయారు చేసి డప్పుశబ్దాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి పోచమ్మ, మహంకాళీ, ఈదమ్మ, బంగారు మైసమ్మ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. గ్రామప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. గ్రామదేవతలకు గొర్రెపొటేళ్ళ, కోళ్లను బలి ఇచ్చి బంధు, మిత్రులను ఆహ్వానించుకొని ఘనంగా పండుగ చేసుకున్నారు. బోనాల సందర్భంగా దేవాలయాలను వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. బైపాస్ రహదారి సర్వీస్‌రోడ్డుతో పాటు గ్రామంలో వీధులలో నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేసి బోనాల ఉత్సవాలలో పాల్గొనగా మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ సర్పంచులుఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి, డొంకెన బిక్షపతిగౌడ్, పెద్దొళ్ల రమేష్, వంగూరి శివశంకర్, మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎలసాని అయిలయ్యయాదవ్, సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు డొంకెన శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగె శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్.రమేశ్, నాయకులుమల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, మాధవరెడ్డి, ముద్దం మల్లేశ్‌యాదవ్, కవాడి వామన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కుశలవరెడ్డి, సందీప్‌రెడ్డి, బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, మధుగౌడ్, శ్రీకాంత్, బద్దం జగన్మోహన్‌రెడ్డి,

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**దుద్యాల్, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ తెలిపారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, జెడ్పిటిసి, ఎంపీపీలు మనమే గెలువబోతున్నామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. నరసింహారెడ్డి, వెంకటప్ప, శివరాజ, వెంకటప్ప, వెంకటేష్, బాబు, లక్ష్మణ్, వెంకటప్ప, నరసింహ, రాఘవేందర్, గోపాల్, గోవిందు తదితరులు పార్టీలో చేరారు. వీరితోపాటు నాయకులు నర్మదా కిష్టప్ప, బొజ్జప్ప, వెంకట్రాములు, ఇమ్రాన్, నర్సింలు, సాయిలుపాల్గొన్నారు.



మైకోడ్‌లో శ్రీ భద్రప్ప ఆలయ ధ్వజస్థంభం ఏర్పాటు చేస్తున్న భక్తులు

## మైకోడ్‌లో శ్రీభద్రప్ప ఆలయ ధ్వజ స్థంభం ఏర్పాటు

**మనూర్, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామంలో శ్రీభద్రప్ప ఆలయానికి ఆదివారం వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ధ్వజస్థంబం ఏర్పాటు చేశారు. ఉదయం భక్తులు గ్రామంలోని పురవీధులగుండా పల్లకి సేవను ఊరేగిస్తూ ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శ్రీ భద్రప్ప దేవాలయ అభివృద్ధి ఉత్సవ కమిటి సభ్యులు, వివేకానంద సేవ సమితి బాధ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నేరవేరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

**-రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి**



జాడిమల్కాపూర్‌లో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మాఈజ ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నిజాంపూర్‌లో చేపమందు పంపిణీ



నిజాంపూర్‌లో చేప మందు వేస్తున్న ఆడెం సోదరులు

**సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త:** మృగశిరకార్తెను పురస్కరించుకుని ఆదివార మండల పరిధిలోని నిజాంపూర్‌లో చేపమందు పంపిణీ కార్యక్రమం నిర్వహించడంతో ఉమ్మడి మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాల నుంచి ప్రజలు చేరుకున్నారు. పెద్దసంఖ్యలో గ్రామానికి చేరుకున్న ప్రజలకు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆడెం బ్రదర్స్ మనోహర్, రవీందర్ ప్రతి సంత్సరం మాదిరిగా చేప ప్రసాదాన్ని అందచేశారు. చేప మందు తీసుకుంటే అస్తమా, ఉబ్బసం, అలర్జీ వ్యాధులకు దూరంగా ఉంటామని చేపమందును తీసుకున్న ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడెం బ్రదర్స్ మనోహర్, రవీందర్‌లు మాట్లాడుతూ చేపమందును తీసుకున్న వారు కొన్ని నియమాలను పాటించాల్సి ఉంటుందని, మందును తీసుకున్న వారికి నియమాలు సూచించామని పేర్కొన్నారు.

## పద్మశాలి సమాజం అభివృద్ధికి సహకరిస్తా

**టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కెస్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం**



చంద్రంను సన్మానిస్తున్న పద్మశాలి సమాజం

**సిద్దిపేట అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :** పద్మశాలి సమాజం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని టిపిసిసి సభ్యులు, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఆదివారం ఆలయ పూజారులు, పద్మశాలి సమాజకార్యవర్గం ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో సింహద్వారం ఇనుప చానల్ గేట్ బదులుగా టేకు ద్వారం నిర్మించే పనులను పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశంతో కలిసి దరిపల్లి చంద్రం పూజచేసి ప్రారంభించారు.అలయ కమిటి సభ్యులు, పురోహితులు చంద్రంను మెమోంటో,శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పద్మశాలి సమాజం ఉపాధ్యక్షులు పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి, సహాయ కార్యదర్శి గుండు రవితేజ,చిలుక అంజనేయులు, కార్యవర్గ సభ్యులు పెద్ది శ్రీనివాస్, దీకొండ మహేష్, పేర్ల రాజేంద్రప్రసాద్, దండే సంతోష్‌కుమార్, వీరబత్తిని నగేష్, అడేపు నాగరాజు,గోటిపాముల జలజ, సిరిముల సునీత తదితరులు పాల్గొన్నారు.

## మారథాన్ రన్‌లో పాల్గొన్న ఎన్.సి.సంతోష్

**గజ్వేల్ టౌన్, జూన్ 8 (ప్రభాతవార్త):** హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై హైదరాబాద్ రన్నర్స్ ఆధ్వర్యంలో త్రిషిక బిల్డర్స్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన 20కె, 10కె, 5కె రన్నింగ్ మారథాన్ కార్యక్రమంలో మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, మాజీ ఎస్ఏటిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌.సి. సంతోష్, గజ్వేల్‌కు చెందిన ఎఫ్ఎఫ్‌యు సభ్యులు ఎండి.అరీఫ్, నరేందర్‌రెడ్డి, ద్వారకా సభ్యులు మల్లేష్, కనకరాజు, జీవన్, రమేష్‌లు పాల్గొన్నారు.



మారథాన్ రన్‌లో పాల్గొన్న ఎన్‌.సి.సంతోష్, ఎఫ్ఎఫ్‌యు సభ్యులు

# పల్లె జీవిత వెతలకు అద్దంపట్టిన 'మనసు పరిమళం'

**రవీంద్రభారతి, జూన్ 8 ప్రభాతవార్త :** మనసు పరిమళం పుస్తకం పల్లె ప్రజల జీవిత వెతలకు అద్దంపట్టిందని ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకావిష్కరణ కావించిన గంటా మనోహర్‌రెడ్డి అన్నారు. పల్లెజీవితంలోని వెతలను ఆటవెలదిలో చిత్రికపట్టిన మట్టిపాట శతకంపై ప్రముఖ కవయిత్రి మోదేపల్లి శీనమ్మ లోతైన విశ్లేషణ కావించారని, రెండు దశాబ్దాల కిందట పల్లెల దైన్యాన్ని మూలకవి డా. ఏనుగు నరసింహారెడ్డి మట్టిపాటలో చిత్రించిన విధానాన్ని తనదైనశైలిలో రచయిత్రి చర్చించారని ఆయన తెలిపారు. ప్రముఖ రచయిత డా. పోరెడ్డి రంగయ్య సభాధ్యక్షతన రామదాసు సాహితీ కళాసేవా సంస్థ ఆధ్వర్యంలో మోదేపల్లి శీనమ్మ రచించిన మట్టిపాటలో మనసు పరిమళం గ్రంథావిష్కరణ ఘనంగా జరిగింది. గ్రంథ అంకిత స్వీకర్త కవి గాయకుడు వాకిటి రామిరెడ్డి ఇది తన అదృష్టమని రచయిత్రికి ధన్యవాదాలు తెలిపారు. రంగయ్య అధ్యక్షోపన్యాసంలో మట్టిపాట



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మనోహర్‌రెడ్డి, రంగయ్య, శీనమ్మ తదితరులు

పుస్తకంగా రాకముందు నుండి ఆ పద్యాలు తనకు తెలిసినవేనని, అది క్యాసెట్‌గా రావడం, పుస్తకంగా రావడం ఎంత ఆనందమో ఆ గ్రంథమే ఒక విమర్శ గ్రంథానికి ఆకారంగా మారడం గొప్ప సాహిత్య చర్చనీయాంశమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లా రాజశేఖర్‌రెడ్డి, సాధనాల వెంకటస్వామినాయుడు, డా. రాధాకుసుమ, రమేష్, వెంకటకృష్ణ, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పద్మ, నాగేశ్వరరావు, డా. రవీంద్రబాబు, జె.వి.కుమార్‌లతోపాటు మూలకవి డా. ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో మహాకుంబాభిషేకం

**మలక్‌పేట, జూన్ 8ప్రభాతవార్త:** మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లోని శ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామి, లక్ష్మి గణపతి సహిత శ్రీ భవాని శంకర సహిత నవగ్రహ నాగదేవత దేవాలయంలో మూడు రోజుల పాటు ఉత్సవ కమిటీ చైర్మన్, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో మహాకుంభాభిషేకం, సహస్ర ఘటాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం సహస్ర 1008 కలశ ఉద్వాసన, దేవాలయ శిఖర మరియు గరుడ ఆంజనేయ స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం, మహా కుంభాభిషేకం, బలి ప్రధానం, మహాపూర్ణాహుతి, శిఖరానికి పూర్ణాభిషేకం, శ్రీసీతారాముల కళ్యాణం, వేద ఆశీర్వచనం, అన్నదానం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో దేవాలయం నిర్మించి 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహాకుంభాభిషేకం, సహస్ర ఘటాభిషేకం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, అడిషనల్ డైరెక్టర్ రవి కుమార్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి చిలుక నర్సింహారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెకోలేకార్ శ్రీనివాస్, కోట్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మార్కెట్‌లోని దేవాలయంలో ఇటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు దుగ్గు జగదీష్ కుమార్, మాదారం కృష్ణ, వంజరి వినోద్ కుమార్, డైరెక్టర్లు ప్రత్యూష, కిషన్ సింగ్, సభ్యులు గంగా బాలాజి, విశ్వం, తల్లం శ్రీకాంత్, అనిల్ కుమార్, నూక సంతోష్, గందె శ్రీధర్, ప్రమోద్, సురేష్, మైల రవికాంత్, వెంకటేష్, ఆంజనేయులు, అజయ్‌కుమార్, బి.సురేందర్, రజనీకాంత్, ఓం ట్రేడర్స్ కృష్ణ, వెంకట్‌రెడ్డి, ప్రకాష్ మహతో, అయ్యన్నగారి పాండు, వంజరి సంతోష్, వంజరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్‌పి.బాలు స్ఫూర్తి పురస్కారాలు-2025' ప్రదానం

**చిక్కడపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:** శృతిలయ ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 'సీల్‌వెల్ సినీ సుస్వరాలు' కార్యక్రమంలో భాగంగా ఎస్‌పి.బాలు, ఎన్‌టిఆర్, హీరో కృష్ణ జయంతి వేడుకలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగాయి. సినీ గేయ రచయిత శ్రీరామ్ తపస్వి, సంగీత్ సీతారే వినోద్ బాబు, చింతలపాటి సురేష్‌లకు 'ఎస్‌పి.బాలు స్ఫూర్తి పురస్కారాలు-2025' ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మహ్మద్ రఫీ, వివిఎన్.శర్మ, శృతిలయ చైర్మన్ డాక్టర్ బొక్కా భీమ్‌రెడ్డి, సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాలహరికృష్ణ, మహిళాకాంగ్రెస్ నాయకురాలు శ్రీమణి, కుసుమ భోగరాజు, నిర్వాహకురాలు మధుర గాయనీ ఆమని పాల్గొన్నారు. 'నవరస గాయని' ఆమని స్వరసారధ్యంలో ప్రముఖ గాయనీ గాయకులు సుభాష్, రాజన్, కృష్ణప్రసాద్, శరత్, శ్రీదేవి, శిరీష, రోహిణి, కార్తికేయ చే గాన కార్యక్రమం అద్భుతంగా సాగింది.

## ఎపి సిఎంను కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

**- రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్న "బాబు-ప్రకాశ్‌గౌడ్"ల భేటి**



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 8 ప్రభాతవార్త : తన రాజకీయ గురువు, రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ తరుణంలో గురు-శిష్యుల భేటి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. చంద్రబాబు నాయుడు గతంలో చాలామార్లు హైదరాబాద్‌కు వచ్చినా కలువని ప్రకాశ్‌గౌడ్, ఇప్పుడు కలువడం వెనుకాల ఏదో ఆంతర్యం ఉండి ఉంటుందని రాజకీయ నాయకులు, కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. తన రాజకీయ ప్రస్థానం తెలుగుదేశంతోనే ప్రారంభమవడం, తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశంను చంద్రబాబు నాయుడు ఇవ్వడంతో ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాడు. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు వరుసగా నాలుగు సార్లు గెలిచి రాజేంద్రనగర్‌లో తనకు ఎదురే లేదని నిరూపించుకున్నారు. తెలంగాణ విడిపోయాక రెండోమారు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు తిరిగి తెలంగాణలో కూడా టిడిపిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లిన సీనియర్ నాయకులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లందరిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించి పార్టీని బలోపేతం చేసేందుకు పెద్ద ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి, బిజెపి, జనసేన కూటమితో పోటీ చేసి ఏపీలో వలే అధికారంను చేజిక్కించుకునే ప్రయత్నాలు ఇప్పటి నుంచే ప్రారంభించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చంద్రబాబు నాయుడిని కలువడం ఈ ప్రణాలికలో భాగమేనా? అన్న అనుమానాలకు మరింత బలాన్ని ఇస్తుంది. ఇన్నాళ్లు స్థబ్దుగా ఉన్న టిడిపి నాయకులు గత ఏడాది కాలంగా మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. కొత్త కమిటీలు వేసి నాయకులను నియమించుకొని, పార్టీని మళ్లీ ఇంటింటికి తీసుకెళ్లే ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రకాశ్‌గౌడ్‌కు బలమైన అనురగణం ఉంది. ఆయన ఏ పార్టీలోకి వెళ్లినా తన అనుచరగణం ఆయనతోనే వెళ్తున్నారు. పార్టీ ఏదైనా ఎన్నికల్లో గెలుపు మాత్రం తనదేనని వరుసగా నాలుగుసార్లు రుజువు చేసుకున్న బలమైన నేత ప్రకాశ్‌గౌడ్. ఇలాంటి వారిని తిరిగి టిడిపిలోకి రప్పిస్తే ఇటు గ్రేటర్ హైదరాబాద్, అటు రంగారెడ్డి జిల్లాలో పట్టు పెంచుకోవచ్చన్న ఉద్దేశంతోనే "చంద్రబాబు నాయుడు - ప్రకాశ్‌గౌడ్" ల భేటి జరిగి ఉండవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి భేటి సాధారణమైనదేనా? లేక సోషల్ మీడియాలో వస్తున్న టిడిపి బలోపేతం కోసమే జరిగిందా? అన్నది మునుముందు కాలమే నిర్ణయిస్తుంది.

## కనుల పండువగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**సరూర్‌నగర్, జూన్ 8 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని ఉన్న మామిడిపల్లి గ్రామంలో ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. గ్రామంలోని దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్టాప నోత్సవాల్లో భాగంగా ప్రతిష్టాపనలు జరిగిన తర్వాత ఆదివారం కళ్యాణో త్సవాలను జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థుల,ఉపాధ్యాయులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శివ్వంపేట, జూన్ 8 ప్రభాతవార్త :** శివ్వంపేట్ మండలం పిల్లుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 01సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం లింగాపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు వీరప్పగురూజీ, నరసింహశర్మ, బస్వరాజు, సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పిలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనతోనే ఆయా రంగాలలో స్థిరపడి ఓ స్థానంలో ఉన్నామంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎపి సిఎం చంద్రబాబును కలిసిన తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 8 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆదివారం హైదరాబాద్ నగర మాజీ మేయర్, మాజీ హుడా చైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిసారు. రాష్ట్ర విభజనకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపిలో ఒక వెలుగు వెలుగు వెలిగి పార్టీ హైదరాబాద్ అధ్యక్షునిగా, హుడా చైర్మన్‌గా, ప్రతిష్టాత్మక హైదరాబాద్ నగర మేయర్‌గా పని చేసిన తీగల కృష్ణారెడ్డి రాష్ట్రవిభజన తర్వాత 2014లో టిడిపి తరపున పోటీ చేసి మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగింది. ఆ తర్వాత 2015లో ఆయన పార్టీని వీడి టిఆర్ఎస్‌లో చేరి 2018లో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున టిక్కెట్ ఆశించి భంగపడ్డ తీగల ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆయన కాంగ్రెస్‌లో ఉన్నా కొంత కాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎనిమిది నెలల క్రితం ఆయన బంధువైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మనువరాలి వివాహం సందర్భంగా పెండ్లి కార్డు ఇవ్వడానికి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి చంద్రబాబును కలిసారు. అయితే బాబును కలిసిన వెంటనే విలేకరులతో ఆయన టిడిపిలో తాను చేరబోతున్నట్లు అప్పట్లో ప్రకటించడం సంచలనంగా మారింది. ఆనాటి నుండి ఆయన ఇటు కాంగ్రెస్‌ను వీడక అటు టిడిపిలో చేరక స్తబ్దుగా ఉన్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ నగరానికి వచ్చిన ఎపి ముఖ్యమంత్రి, జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని మరోసారి కలవడం మళ్ళీ రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తీగల రాజకీయ భవిష్యత్తు ఏ మలుపు తిరుగుతుందో ఆసక్తికరంగా మారింది.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**తార్నాక, జూన్ 8 ప్రభాతవార్త :** మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్ అన్నారు.లాలాపేట్‌లోని మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. మున్నూరు కాపు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం మున్నూరు కాపులు పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం సంఘం అధ్యక్షుడు చిలుక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోశాధికారి కొండమడుగు నాగరాజు మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నోటుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిలుకూరి వెంకట్‌రావు, క్రిష్ణస్వామి, సేవెల్లి వెంకటేష్, గర్షమోహన్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**సంజీవరెడ్డినగర్, జూన్8, ప్రభాతవార్త:** ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో యాబై అయిదు ఏళ్ల వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆకుపచ్చ చొక్కా, నీలం రంగు ప్యాంట్ ధరించిన వ్యక్తి అపస్మారకస్థితిలో పడిఉన్నాడని సమాచారం అందింది. దీంతో ఘటనస్థలానికి వెళ్లి పరిశీలించగా మృతి చెందాడు. తలపై తీవ్ర గాయం కనిపించడంతో ధనలక్ష్మి బ్యాంకు భవనంపై అదుపుతప్పి కిందపడ్డారేమోనని భావించారు. మృతుడు ఒంటిపై, చొక్కాను పరిశీలించినా ఎలాంటి ఆధారాలు లభించలేదు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కుటుంబ సభ్యులు ఎవరైన ఉంటే పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఉద్యోగానికి వెళ్లిన వివాహిత అదృశ్యం

**నార్సింగి, జూన్ 8 ప్రభాతవార్త :** ఉద్యోగానికి వెళ్లిన వివాహిత అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన శ్రీరామ్ యోగిబాబు భార్య సుచరిత(21) కోకాపేట్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో ఉన్న ప్రిస్టేజ్ స్కైటెక్ కంపనీలో ఫ్లోర్ మేనేజర్‌గా పని చేస్తుంది. ఈ నెల ఏడో తేదీ మధ్యాహ్నం 12.గంటల ప్రాంతంలో తన భార్య సుచరితను ప్రిస్టేజ్ స్కైటెక్ కంపనీ వద్ద శ్రీరామ్ వదిలిపెట్టాడు. కొంత సమయానికే ఆమె కంపనీకి వెళ్లిందా? లేదా? అని ఆరా తీయగా రాలేదని సమాచారం వచ్చింది. దీంతో అతడు కంపనీ పరిసర ప్రాంతాలలో, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఇళ్ల వద్ద వాకాబు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో తన భార్య అదృశ్యమైందని పేర్కొంటు నార్సింగి పోలీసులకు శ్రీరామ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదృశ్యమైన సమయంలో సుచిరిత మెరూన్ కలర్ డ్రెస్ ధరించి ఉందని, చేతికి స్మార్ట్ వాచ్ ఉందని, మొబైల్ ఫోన్ ఉందని, ఆచూకి తెలిసిన వారు 100కు సమాచారం అందించాలని పోలీసులు పేర్కొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**మలక్‌పేట, జూన్ 8 ప్రభాతవార్త:** అక్రమ సంబంధం విషయంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగి హత్య జరిగిన సంఘటన ఛాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం..అక్బర్‌బాగ్ డివిజన్ జడ్జస్ కాలనీకి చెందిన కుర్దిస్(30) డబీర్‌పురాకు చెందిన ఇర్షాద్ అలి(25) వీరి ఇరువురి మధ్య మైనర్ బాలిక అక్రమ సంబంధం విషయంలో ఘర్షణ చోటు చేసుకుంది. కోపోద్రిక్తుడైన ఇర్షాద్‌అలి, కర్దిస్‌పై కత్తితో ఛాతిపై పొడిచి హత్య చేశాడు. సమాచారం అందుకున్న ఛాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పట్టణ బిజెపి నూతన కార్యవర్గ దృశ్యం

## బిజెపి పట్టణ కార్యవర్గం ఏర్పాటు

**సిద్దిపేట అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :** బిజెపి సిద్దిపేట పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ ఆదివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా లక్కరసు కృష్ణ, లక్ష్మారెడ్డి, చెంది సత్యానారాయణ, గందె సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా పిట్ల నరేష్, కెమ్మసారం సంతోష్, కార్యదర్శులుగా శివరాత్రి నగేష్, పవన్‌తేజ్‌రెడ్డి, విరమల్లు సతీష్, బోయిని వినోద,అధికార ప్రతినిధిగా వెంకట్‌రావు, బీసీ మోర్చా అధ్యక్షులుగా అరికె యాదగిరిలను ఎనున్నట్లు వివరించారు. బీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కోశాధికారిగా ఎర్వ గణేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గానికి నియామకం పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ కార్యవర్గంలో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్‌కు, అధిష్టానం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భాస్కర్‌రావు



సర్జన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**సిద్దిపేట అర్బన్, జూన్ 8, ప్రభాతవార్త :** సిద్దిపేట సర్జన్స్ అసోసియేషన్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ పి.భాస్కర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గజ్వేల్ సీనియర్ సర్జన్ డాక్టర్ అలిశాల లింగం, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎ.భాస్కర్, కోశాధికారిగా డాక్టర్ సంపత్, సంయుక్తకార్యదర్శులుగా డాక్టర్ శివరాములు, ఎగ్జిక్యూటివ్ కమిటీసభ్యులుగా డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ఉమామౌనిక, డాక్టర్ ప్రేమ్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ శ్యామ్‌రావు, డాక్టర్ తేజస్విని, డాక్టర్ వెంకటరమణరెడ్డి, డాక్టర్ రవికాంత్‌లు నియమితులయ్యారు. కార్యక్రమానికి జాతీయ సర్జన్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు డాక్టర్ ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈనెల 9 నుంచి 15 వరకు జాతీయ సర్జన్ డే, 12న ఉదయం వాల్కాథన్ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

## కంగ్టిలో బడిబాట

**కంగ్టి, జూన్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందచేస్తామన్నారు. గ్రామంలో 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేరేలా గుర్తించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషాయత్ అలీ, రాజు,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా జీలుగ విత్తనాలు

**అల్లాదుర్గం, జూన్ 8, ప్రభాతవార్త:** రైతులకు పంపిణి చేసేందుకు జీలుగ విత్తనాలు సిద్దంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. 50 శాతం సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలు (30కిలోల బస్తా రూ.2137.50) అందచేస్తామని, పట్టాపాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులతో చేరుకుని రైతు వేదికలో ఉదయం 9.30 గంటల నుంచి రైతులు విత్తనాలు అందుకోవాలన్నారు. ప్రతి రైతుకు ఒక బస్తా అందచేస్తామన్నారు. 50 శాతం సబ్సిడీపై జీలువ విత్తనాలు అందుకుని రైతులు లబ్దిపొందాలని రాజేష్‌కుమార్ మండల రైతులకు సూచించారు.

## పెళ్లికి రాథోడ్ సురేషసింగ్ ఆర్థిక సహాయం

**కంగ్టి, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన నిఖిత బాయి వివాహానికి అదే తండాకు చెందిన రాథోడ్ సురేష్ సింగ్ ఆదివారం 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. పెళ్లికూతురు నిఖిత తండ్రి చిన్న తనంలోనే కానరాని ప్రాంతానికి చేరుకోవడంతో తల్లి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో రాథోడ్ సురేసింగ్ తన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**చిన్నకోడూరు, జూన్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలలోని చిన్ననాటి జ్ఞాపకాలను నెమురవేసుకుని ఒకరి బాగోలు ఒకరు తెలుసుకొని అలింగం చేసుకున్నారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు జగ్గారెడ్డి, చంద్రారెడ్డి, రాములు, సుందరయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు జాలపల్లి మల్లారెడ్డి, దొంతుల నర్సింగరావు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్,గోవిందారం శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, గణపతిరెడ్డి, గణేష్, గాజుల రవి, రాజు, శంకర్, సత్యనారాయణ, నర్సిరెడ్డి, రమేష్, సమ్మయ్య, మురళి, బబ్బురు బాలయ్య, సత్యలింగం, మాతంగి రంగరాజు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్ టౌన్, జూన్ 8 (ప్రభాతవార్త):** ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన పేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ సభ్యులు చేయూతగా నిలిచారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన రోజువారి కూలీ తలారి కరుణాకర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.11,500 నగదుతోపాటు రూ.3,500 విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా చెలిమి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్ మాట్లాడుతూ తలారి కరుణాకర్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడు తున్న విషయం తెలుసుకొని సహాయం అందించినట్లు తెలిపారు. కార్య క్రమంలో ఫౌండేసన్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్, నాగపురి రమేష్, బెంటు నర్సింలు, ఇబ్రహీం, గ్రామస్థులు కర్నాల గణేష్, నరేష్, తలారి రవి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు అమ్మూతూ రైతులను దగా చేస్తున్న దళారులు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడూతూ పలు ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలు, పురుగుమందులను అమ్ముతున్న వ్యాపారులపై పోలీసు అధికారులు నిఘా సారించి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ వినతి చేశారు.

